


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం 04, జూన్ 2024

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం


## నూతన హంగులతో....

# విద్యార్థులకు స్వాగతం పలుకుదాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

2 లో..



పాల్వంచ ,సూర్య(మేజర్ న్యూస్)-నూతన హంగులతో విద్యార్థులకు స్వాగతం పలుకుదామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. సోమవారం పాల్వంచ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలలలో చేపడుతున్న పనులను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు.మొదటగా పాల్వంచ మండలంలోని కేశవాపురం ఎంపీపీ ఎస్ పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మంజూరైన పనులను తనిఖీ చేశారు. పాఠశాలల్లో చేసిన మరమ్మతుల పరిశీలించి తాగునీటి కోసం నాణ్యమైన కుళాయిలను ఏర్పాటు చేసి రెండు రోజుల్లో పనులు పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

## గాలి వాన బీభత్సం నాలుగు దుక్కిటెద్దులు మృతి

ధ్వంసమైన గృహాలు



2 లో..

## గంజాయి రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి

-ఎస్పీ రోహిత్ రాజు

-గంజాయి అక్రమ రవాణాను నిర్మూలించేందుకు ప్రత్యేక కార్యాచరణ



4 లో..

## నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

- జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరత లేదు

- అధికారులతో సంయుక్త బృందాల ఏర్పాటు

2 లో..



# నేడే ఖమ్మం ఎంపీ ఎన్నికల ఫలితాలు

-ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో !!!

-గెలుపు పై ఎవరి ధీమా వారిదే

-ఎన్నికల బరిలో 35 మంది అభ్యర్థులు

-ప్రధానమైన పోటీ ముగ్గురు అభ్యర్థుల మధ్య

2 లో..



# నూతన హంగులతో విద్యార్థులకు స్వాగతం పలుకుదాం



అనంతరం టి డబ్ల్యూ పిఎస్ తోగూడెం తండా పాఠశాలను తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో ఎంత మంది పిల్లలు ఉన్నారు, అక్కడ చేపట్టిన పనులను మంజూరైన నిధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిశీలనలో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ ఏఈఈ హాజరు అవ్వకపోవడంతో ఆగ్రహించిన కలెక్టర్ షోకాజ్ నోటీస్ జారీ చేయమని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల లో జరుగుతున్న మరమ్మత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు పరిశీలించి ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. త్రాగునీటి వసతులను పరిశీలించి, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని హమాలీ కాలనీ ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటానికి గమనించి అధికారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో మంజూరైన నిధులు చేపట్టిన పనులు పరిశీలించారు. తరగతి గదిలో రెండు ఫ్యాన్లు రెండు లైట్లు ఉండటానికి గమనించి, ప్రతి గదిలో నాలుగు ఫ్యాన్లు నాలుగు లైట్లు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను పరిశీలించి, బాల బాలికలకు ఏర్పాటుచేసిన మరుగుదొడ్లకు వెళ్లడానికి ఒకటే దారి ఉండటం గమనించి,రెండు రోజుల్లో మరుగుదొడ్లకు బాల, బాలికలు వెళ్లడానికి వీలుగా మధ్యలో ప్రహరీ గోడ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థిని, విద్యార్థులకు తాగునీటి కి ఏర్పాటుచేసిన కొళాయిని పరిశీలించి, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. పాఠశాల ఆవరణకు ప్రహరీ గోడ నిర్మించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని హమాలీ కాలనీ ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలకు తాగునీరు, విద్యుదీకరణ, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు రూ 4 లక్షల నిధులు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 642 పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టామని, ఇప్పటివరకు 170 పాఠశాలల్లో అన్ని మరమ్మత్తులు పూర్తి చేసామన్నారు. మిగిలిన పాఠశాలలో అన్నిటిని ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 12 పూర్తి చేసి విద్యా సంవత్సరం ఆరంభం నాటికి నూతన హంగులతో విద్యార్థులకు స్వాగతం పలుకుతామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పాల్వంచ తాసిల్దార్ వివేక్ ,పాల్వంచ ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఖమ్మం ఎంపీ ఎన్నికల ఫలితాలు

కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్) - పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఖమ్మం పార్లమెంట్ కు మే 13 వ తేదీన జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు, నాయకులు, అభ్యర్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కౌంటింగ్ ప్రక్రియ నేడే జరగనుందిఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాల ప్రజలు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో 35 రాజకీయ పార్టీల అభ్యర్థులు బరిలో నిలవగా ప్రధానంగా సిపిఐ, సిపిఎం పార్టీల మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘు రామిరెడ్డి, బీజేపీ అభ్యర్థిగా తాండ్ర వినోద్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నుండి నామ నాగేశ్వరావు బరిలో ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ గట్టిగానే ఉంటుందని అటు రాజకీయ విశ్లేషకులు ఇటు ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఈ త్రిముఖ పోటీలో ప్రజలు ఎవరికి పట్టం కడతారు అనేది నేడు తెలనుంది. ఎన్నికల కౌంటింగ్‌కి సంబంధించి ఖమ్మం లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో లెక్కింపు ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ఏర్పాటు చేసారు. ఈ లెక్కింపు కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రభుత్వ అధికారులను,సిబ్బందిని నియమించడం జరిగింది. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఏలని అల్లర్లు జరగకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పోలీస్ అధికారులతో పాటు సిబ్బంది,హోమ్ గార్డులను ఏర్పాటు చేయడం జరిగింది. ఉమ్మడి జిల్లాలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు గా 16 లక్షల 31,039 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో ఖమ్మం నియోజకవర్గంలో పురుషుల సంఖ్య 1,55,254, మహిళల సంఖ్య 1,68 ,749 మంది, ఇతరులు 49 మంది ఉన్నారు. పాలేరు నియోజకవర్గానికి సంబంధించి పురుషుల సంఖ్య 1,15,717, మహిళల సంఖ్య 1,25,081 మంది, ఇతరులు 08 మంది ఉన్నారు. మధిర నియోజకవర్గానికి సంబంధించి పురుషుల సంఖ్య 1,07,111, మహిళల సంఖ్య 1,15,039 మంది, ఇతరులు 10 మంది ఉన్నారు. వైరా నియోజకవర్గానికి సంబంధించి పురుషుల సంఖ్య 93,700, మహిళల సంఖ్య 99,683 మంది, ఇతరులు 06 మంది ఉన్నారు. సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించి పురుషుల సంఖ్య 1,18,490, మహిళల సంఖ్య 1,25,441 మంది, ఇతరులు 12 మంది ఉన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి సంబంధించి పురుషుల సంఖ్య 1,19,477 మహిళల సంఖ్య 1,27,979 మంది, ఇతరులు 38 మంది ఉన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గానికి సంబంధించి పురుషుల సంఖ్య 77,381, మహిళల సంఖ్య 81,786 మంది, ఇతరులు 07 మంది ఉన్నారు. ఇందులో పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గాల వారీగా ఓటు హక్కును వినియోగించుకున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం నియోజకవర్గంలో పురుషుల సంఖ్య 98,993, మహిళల సంఖ్య 1,05,057 మంది, ఇతరులు 28 మంది మొత్తంగా 2,04,078 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఖమ్మం నియోజకవర్గంలో 62.97 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. పాలెర్ నియోజకవర్గంలో పురుషుల సంఖ్య 9,97,917, మహిళల సంఖ్య 1,03,800 మంది, ఇతరులు 04 మంది మొత్తంగా 2,01,721 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో 83.77 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. మధిర నియోజకవర్గంలో పురుషుల సంఖ్య 88,939 మహిళల సంఖ్య 92,870 మంది, ఇతరులు 06 మంది మొత్తంగా 1,81,815 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో 81.84 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. వైరా నియోజకవర్గంలో పురుషుల సంఖ్య 76,436, మహిళల సంఖ్య 80,323 మంది, ఇతరులు 03 మంది మొత్తంగా 1,56,762 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో 81.06 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. సత్తుపల్లి నియోజకవర్గంలో పురుషుల సంఖ్య 95,928, మహిళల సంఖ్య 1,00,046 మంది, ఇతరులు 05 మంది మొత్తంగా 1,95,979 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో 80.34 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో పురుషుల సంఖ్య 84,570 మహిళల సంఖ్య 87,339 మంది, ఇతరులు 17 మంది మొత్తంగా 1,95,979 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో 69.47 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. అశ్వరావుపేట నియోజకవర్గంలో పురుషుల సంఖ్య 63,186 మహిళల సంఖ్య 65,664 మంది, ఇతరులు 02 మంది మొత్తంగా 1,28,852 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో 80.95 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. 16,31,039 మంది ఓటర్లు కలిగిన వీరిలో 12,41,135 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధికారుల లెక్కల ప్రకారం ఏడు నియోజకవర్గాల వారీగా సుమారు 76. 09% ఓటింగ్ నమోదయింది. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ,తుమ్మల నాగేశ్వరావు, బట్టి విక్రమార్క తదితర రాష్ట్ర మంత్రులు ప్రచారం చేసారు. బీజేపీ అభ్యర్థి విజయం కోసం ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు జె పి నడ్డా తో పాటు రాష్ట్ర నాయకులు ప్రచారం కొనసాగించారు. బిఆర్ఎస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జిల్లా వ్యాప్తంగా రోడ్ షో నిర్వహించారు. అంతేకాక బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారం చేసారు. ఈ ప్రచార కార్యక్రమాలు గ్రామా,మండల,డివిజన్,జిల్లా కేంద్రాల్లో ఎవరికి వారు తమ ప్రచారాలతో హోరెత్తించారు. అలాగే ఆయా పార్టీల స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రజలను నేరుగా కలుసుకొని తమ అభ్యర్థికే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. జాతీయ పార్టీగా వున్నా బిఎస్ పి టిప్ పాటు స్వతంత్ర అభ్యరులు కూడా తమ తమ స్థాయిలో ప్రచారం నిర్వహించారు, ఏది ఏమైనా ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా ప్రచారం చేసుకుంటూ ఎవరికి వారు తమదే గెలుపంటూ ధీమా వ్యక్తం చేసారు. నేడు జరగనున్న ఓట్ల లెక్కింపుతో ఓటర్లు ఏ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టనున్నారో వేచి చూడవలసిందే

## ప్రమాదాల నివారణ పై అవగాహన



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా లోని జెకె ఉపరితల గని నందు ప్రమాదాల నివారణ పై ప్రత్యేక భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జూన్ నెలలో సింగరేణి సంస్థ లో ప్రమాదాలు ఎక్కువ గా జరుగుతున్న దృశ్య ఈసారి ప్రమాదాలు నివారించడంపై ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా అధికారుల, సూపర్వైజర్ల సూచనలను పాటించాలని, విధులలో అప్రమత్తంగా ఉండాలని, యంత్రాల పనిగంటలు పెంచాలని, అలాగే వీధులకు వచ్చేటప్పుడు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పూర్ణ చందర్, ఇంజనీర్ శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి సుధాకర్,గని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం తరుపున బోల్లేదు శ్రీను, నవీన్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు



పాల్వంచ ,సూర్య(మేజర్ న్యూస్)- నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా హెచ్చరించారు. సోమవారం ఆమె పాల్వంచ పట్టణంలోని కిన్నరసాని రోడ్ లో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ట్రేడర్స్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అ దుకాణంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల విత్తనాలు, అలాగే ఫర్టిలైజర్ నిల్వల రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరతలేదని, అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సుమారుగా 4,47411 ప్యాకెట్ల పత్తి విత్తనం జిల్లాలో అందుబాటులో ఉందని,జిల్లా వ్యాప్తంగా 564 ఆథరైజ్డ్ అవుట్లెట్లు ఉన్నాయని, వీటి ద్వారా ప్యాకేజీ విత్తనాలను కొనాలని,రైతులు ప్యాక్ చేసిన విత్తనాలు మాత్రమే కొనాలని సూచించారు. లూజ్ విత్తనాలు, సీల్ తీసిన విత్తనాలు కొనవద్దని ఇలాంటి వాటివల్ల దిగుబడి తక్కువగా రావడం, విత్తనం మొలకెత్తుకఫోవడం వంటి సమస్యలు తలెత్తే అవకాశంగా ఉందని చెప్పారు. అలాగే విత్తనాలు కొనే ముందు రైతులు హోలోగ్రామ్ చూసి కొనాలని తెలిపారు. అన్ని రైతు వేదికల ద్వారా రైతులందరికీ వారి వారి వ్యవసాయ భూములకు అనుకూలంగా ఉండే పంటలు వేసుకోవడం, ఎలాంటి విత్తనాలు కొనాలో గత 15 రోజుల నుండి వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నారని, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాల మేరకు రైతులు పంటలను సాగు చేస్తే బాగుంటుందన్నారు. నకిలి విత్తనాలు అరికట్టడంలో భాగంగా జిల్లాలో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో సంయుక్త బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ స్పెషల్ టీములు ఎక్కడైనా విత్తనాలను పక్కదారి పట్టించడం, లేదా కొరత సృష్టించడానికి ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాయన్నారు. ఎక్కడైనా విత్తనాలకు కోరత ఉన్నట్టు తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి తగు విత్తనాలను ఏర్పాటు చేయిస్తామని అని పేర్కొన్నారు. వరి, పత్తి, పచ్చి రొట్టె ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యంగా గ్రీన్ మెన్యూర్ కు సంబంధించి అనుకున్న దానికన్నా 25 శాతం అధికంగా ఉన్నాయని, అందువల్ల రైతుల ఎవరు ఆందోళన చెందవద్దని, అపోహలు పెట్టుకోవద్దని ఆమె పునరుద్ఘాటించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన , వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పాల్వంచ తాసిల్దార్ వివేక్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## గాలి వాన బీభత్సం నాలుగు దుక్కిటెద్దులు మృతి

ఆళ్లపల్లి, సూర్య(మేజర్ న్యూస్) - ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షం గాలి దుమారానికి పెద్ద వెంకటాపురం బోడయికుంట గ్రామాలకు చెందిన రైతులు వజ్జ భద్రమ్మ, గుమ్మడి నరసింహారావు గొగ్గెల ఈశ్వర్ లకు చెందిన మూడు దుక్కిటెద్దులు ఒక ఆవు మొత్తం నాలుగు మృత్యువాత పడ్డాయి. బోడయికుంట గ్రామానికి చెందిన ఏడూాల లింగయ్య జాకారం గ్రామానికి చెందిన పాయం జంపన్న, ఆళ్లపల్లి చెందిన యాసారపు లక్ష్మయ్య లొద్దిగూడెం గ్రామానికి చెందిన పాయం వెంకటేశ్వర్లు, కొమరం పరమయ్య, కొమరం పాపయ్య, పాయం రామయ్య, పాయం ఆదిలక్ష్మి లకు చెందిన రేకుల ఇల్లు పై కప్పులు లేచి పోయి పూర్తిగా ధ్వంసం అయ్యాయి, తహశీల్దార్ శకుంతల ఆదేశాలమేరకు ఆర్ ఐ బుల్లిబాబు ఆయా గ్రామలకు సందర్శించి జరిగిన నష్టం అంచనా వేయడం జరిగింది. బాదిత రైతులు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందించాలని కోరుకుంటున్నారు.

# పాలీసెట్ ఫలితాలలో శ్రీ గురుదత్తకు అత్యుత్తమ ర్యాంకులు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- నేడు ప్రకటించిన పాలీసెట్ ఫలితాలలోఇల్లందు పట్టణంలోని శ్రీ గురుదత్త కోచింగ్ సెంటర్ కు చెందిన పలువురు విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు నిర్వాహకులు కుంచాల శ్రీనివాసరావు, పుట్టా విజయ్ కుమార్ లు తెలిపారు. తమ సంస్థలో కోచింగ్ తీసుకున్న ఆర్ సంవర్షిని 1968వ ర్యాంకు, సిహెచ్ జాహ్నవి 2124వ ర్యాంకు, ఎండి హసీనా 2202 వ ర్యాంకు, ఎం హర్షిని 2218వ ర్యాంకు, అర్వపల్లి నందిత్ చక్రవర్తి 2284వ ర్యాంకు, పూనెం జస్వంత్ 3530 వ ర్యాంక్, వై లక్ష్మీ శ్రీజ 4784 ర్యాంకు, ఏ తన్మయ్ కుమార్ 5005వ ర్యాంకు లు సాధించారని తెలిపారు. తమ కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందిన ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులు కావడం పట్ల కోచింగ్ సెంటర్ యాజమాన్యం సంతోషం వ్యక్తం చేశారు. స్థాపించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ప్రముఖ విద్యావేత్త ఎం సి నాగిరెడ్డి, మార్గదర్శిని స్కూలు యాజమాన్యం అర్వపల్లి రాధాకృష్ణ, యాదగిరి రాంబాబు, ప్రియదర్శిని స్కూల్ కరస్పాండెంట్ వంగపండ్ల మహేందర్, మాస్టర్ మైండ్స్ స్కూల్ యాజమాన్యం సర్వేశ్వరరావు, రామకృష్ణ, ముకుందాపురం విశ్వశాంతి విద్యాలయం తుమ్మలపల్లి ప్రసాద్, జవహర్ హై స్కూల్ వెంకటస్వామి, ఎమ్మార్జీ నారాయణ స్కూల్ కరస్పాండెంట్ ఒంగోరి శ్రీనివాసరావు, సరస్వతీ స్కూలు నామ సుధాకర్, కాకతీయ స్కూల్ దండా రామచందర్ లతోపాటు పలువురు అభినందనలు తెలిపారు.

## రోగులకు పండ్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు





దమ్మపేట సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు సోమవారం అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పళ్ళు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఆస్పత్రిలో ఉన్న వసతుల గురించి ప్రభుత్వ వైద్యాధికారి మణిదీప్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో భారీ కేకును కట్ చేసి హరీష్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్, కో ఆప్షన్ సభ్యులు షేక్ బుడే, ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, నాయకపోడు సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, మైనారిటీ నాయకులు అబ్దుల్ జిన్నా, కాసిని శ్రీనివాసరావు, బలుసు గోపి, రావూరి వీరయ్య, మడిపల్లి పోలరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ వేడుకలు...



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో ఉన్న బిజెపి కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు గొట్టిపుళ్ళ శ్రీనివాసరావు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గత నాలుగు సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గా పనిచేస్తున్న గొట్టిపుళ్ల శ్రీనివాసరావు పదవీకాలం ముగియడంతో పార్టీ ముఖ్య నాయకులు అందరూ ఘనంగా శాలవాతో సన్మానించి ఆయన పదవీకాలంలో పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి పుల్లారావు (షోడకాయలు)ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు ధారా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ముసలయ్య, కార్యదర్శి నాగరాజు, వాసం పోలయ్య, గూడా ముత్యాలరావు, పూచి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేస్తా- దుర్గారాశి వెంకన్న

### -కుటుంబాల సమూహంగా సిపిఐ లో చేరిక....



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని ఎన్ కె నగర్ గ్రామపంచాయతీ కి చెందిన మాజీ వార్డు మెంబర్ బుర్ర రామారావు తో సహా సుమారు 20 కుటుంబాలు సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు దుర్గరాశి వెంకన్న ఆధ్వర్యంలో సిపిఐ పార్టీలో చేరారు. వివిధ పార్టీలకు చెందిన వీరిని సిపిఐ పార్టీ జిల్లా నాయకులు వెంకన్న పార్టీ కండువాలు కప్పి సాదరంగా సిపిఐ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రజలకు చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆ నమ్మకంతోనే ప్రజలు సిపిఐ పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఎన్ కే నగర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సుగుణ, చుంచుపల్లి మండల జాయింట్ సెక్రెటరీ పొలమూరి శ్రీనివాస్, రామ్ జి హుస్సేన్ ,బ్రహ్మాచారి, బిక్షపతి, రామరాజు ,అప్పారావు, జోగా అమ్ములు, అలకొండ కోటి, డింపు,దీపు, గంగాధర్ పాల్గొన్నారు.

## సత్తా చాటిన ప్రగతి విద్యాలయం విద్యార్థిని

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయం విద్యార్థులు ఆరో తరగతి ఏకలవ్య స్కూల్ ప్రవేశపరీక్షలో సత్తా చాటారు. ఏకలవ్య పాఠశాల ప్రవేశ పరీక్షల్లో ఎంపికైన ప్రగతి విద్యాలయం విద్యార్థిని శ్రీరంగం లక్ష్మీ ప్రసన్నను ఎంపీపీ ముక్తి సత్యం, పాఠశాల కరస్పాండెంట్ తాటిపల్లి సత్యం సోమవారం అభినందించారు. అదేవిధంగా గురుకుల ప్రవేశ పరీక్షల లో 15 మంది విద్యార్థులు సీట్ సాధించడం జరిగిందని, మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహిస్తున్న నవోదయ, గురుకుల, సైనిక, ఏకలవ్య, విద్యాలయాలు నిర్వహించే ప్రవేశ పరీక్షలకు తమ పాఠశాలలో ప్రత్యేక తరగతులు శిక్షణ ఇస్తున్నట్లు కరస్పాండెంట్ తాటిపల్లి సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన ఎమ్మెల్యే పాయం

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్ )– మండలపోరిధిలోని పీవీ కాలనీ గ్రామంలో చావ భారతి దశదిన కర్మలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించిచారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నిషేధిత గంజాయిని పట్టుకున్న పోలీసులు

మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్) – అక్రమ గంజాయి తరలిస్తున్న 5గురు వ్యక్తులను మణుగూరులో అరెస్టు చేశారు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరులో రూ 1కోటి 19లక్షల 35వేలు విలువగల 477 కేజీల నిషేధిత గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. డొంకరాయి నుండి అశ్వాపురం, మణుగూరు, మీదుగా జహీరాబాద్ వైపు మామిడి కాయల మాటున మినీ వ్యాన్లు వెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. చెరుకుపల్లి శ్రీకాంత్,గుమ్మడిల్లి అర్జున్,పంగి సునీల్ కుమార్, రాయి కంటి నాగరాజు, ఎజ్జు సృజన్ ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసామన్నారు. మినీ వ్యాన్ తో పాటు ఒక కారు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.





# గంజాయి రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి

**-ఎస్పీ రోహిత్ రాజు**
**-గంజాయి అక్రమ రవాణాను నిర్మూలించేందుకు ప్రత్యేక కార్యాచరణ**

కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్ )–నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు.సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల అధికారులతో సమావేశాన్నిఅయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాను నిర్మూలించేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. సరిహద్దులో ఉన్న ఇతర జిల్లాల రాష్ట్రాల పోలీస్ అధికారులతో సమన్వయం పాటిస్తూ సమాచారాన్ని సేకరించి గంజాయి రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు. గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలన్నారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన టిఎస్ ఎన్‌ఏబి వారి సూచనలతో



నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, చత్తిస్ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి నిషేధిత గంజాయిని తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసేందుకు అక్రమార్కులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నిషేధిత గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని ఎస్పీ కోరారు.



## హమ్ దో హమారే బారా... సినిమా విడుదలను ఆపాలి.

**-టీజర్ లో పవిత్ర దివ్య ఖుర్ఆన్ వాఖ్యానికి తప్పుడు వాఖ్యాన్ని జోడించి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపాటు**
**- మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా**




కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–'హమ్ దో హమారే బారా' అనే హిందీ చిత్రాన్ని విడుదల కాకుండా ఆపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో సెన్సార్ బోర్డును కోరారు. ఈ నెల 7వ తేదీన విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా ముస్లిములను కించపరిచేలా ఉన్నదని, టీజర్ లో పవిత్ర దివ్య ఖుర్ఆన్ వాఖ్యానికి తప్పుడు వాఖ్యాన్ని జోడించి దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.ఈ సినిమా వల్ల భారతీయ ముస్లిం సమాజానికి అప్రతిష్ట వస్తుందని, సమాజంలో మతసామరస్యం దెబ్బతింటుందన్నారు. అంతేకాకుండా మతసామరస్యానికి ఈ సినిమా విడుదల చేటు చేస్తుందని ఆయన ఆందోళన చెందారు. ట్రైలర్ లో పవిత్ర దివ్య ఖుర్ఆన్ పట్ల అపోహలు, అపార్థాలకు గురిచేసే సన్నివేశాలున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఇస్లాం ధర్మంలో మహిళలకు మహోన్నత స్థానాన్ని ప్రసాదించడంతో పాటు, మహిళలకు ఆస్తిహక్కు కల్పించి, సమాజంలో సతీసహగమనమును నిర్మూలించిన ధర్మం ఇస్లాం అని పేర్కొన్నారు. అలాగే ముస్లిం మహిళలు అధిక సంతానాన్ని కలిగి ఉంటారన్న దాంట్లో వాస్తవం లేదని ఆయన తెలిపారు. ఈ సినిమా నిలుపుదల చేయాలని కోరుతూ మైనారిటీ కమిషన్ దృష్టికి తీసుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు.

## గుట్కాలు, పాన్ మసాలాల దుకాణాలపై ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి రైడ్

**-రూ 1లక్ష 43వేలు విలువచేసే గుట్కాలు స్వాధీనం..**




దమ్మపేట సూర్య(మేజర్ న్యూస్ ) – ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలు అయినటువంటి గుట్కాలు,పాన్ మసాలాలు విక్రయిస్తున్న దుకాణాలపై సోమవారం స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో రైడ్ నిర్వహించి రూ 1లక్ష 43వేలు 950ల విలువ చేసే గుట్కా, పాను మసాలాల ప్యాకెట్లను స్వాధీనపరుచుకున్నారు. ఈ క్రమంలోనే గుట్కాలు పాన్ మసాలాలు విక్రయిస్తున్న దుకాణాల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్కా పాన్ మసాలాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.నిషేధిత పాన్ మసాలాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని శ్రీ రంగాపురం గ్రామంలో ఎట్టి నర్సయ్య తండ్రి మల్లయ్య ఇటీవల మరణించారు.ఈ విషయం తెలుసుకున్నా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దైర్యం చెప్పారు.ఈ పరామర్శలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో పెనాల్టీలు రద్దు చేసి, జీతాలుపెంచాలి

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణిలో కాంట్రాక్టు వర్కర్స్ గా పని చేస్తున్న కార్మికులకు సింగరేణిలో పెనాల్టీలు రద్దు చేసి, కార్మికుల జీతాలు పెంచాలని ఐఎఫ్‌టియు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి సింగరేణి సివిల్ అధికారులను సోమవారం డిమాండ్ చేశారు.టేకులపల్లి ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఇల్లందు బ్రాంచ్ కమిటీ ఆందోళన పిలుపులో భాగంగా సింగరేణి హైటెక్ కాలనీ సివిల్ సూపర్వైజర్ రాజేష్ కు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం షేక్ యాకుబ్ షావలి మాట్లాడారు. సింగరేణిలో ఏడు సంవత్సరాలుగా జీతాలు పెంచలేదని, సింగరేణి కాంటాక్ట్ కార్మికుల ఇన్సూరెన్స్ సర్కులర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల రెక్కల కష్టార్జితం తో సీఎం పిఎఫ్ కట్ చేసినా యాజమాన్యం మూడు సంవత్సరాల నుండి లెక్కలు చూపకపోవడం బాధాకరమన్నారు. డ్యూటీకి రాకపోతే గైర్హాజరు గా పరిగణించి జీతం ఇవ్వరని, సింగరేణిలో మాత్రం పెనాల్టీ వేసి వసూలు చేస్తున్నారని, ఈ విధానాన్ని రద్దు చేయాలని, జీతం ఇచ్చే ముందు చిట్టీలు ఇవ్వాలని, ఎంత జీతం ఉందో, పిఎఫ్ పెన్షన్ కు ఎంత కట్ అవుతుందో ,కార్మికులకు తెలవాల్సినటువంటి అవసరం ఉందని, జీతాలు నెలలో మొదటి వారమే చెల్లించాలని అన్నారు. యాజమాన్యం సర్కులర్ ఇచ్చిన కాంట్రాక్టర్లు మాత్రం తమ ఇష్టం వచ్చినప్పుడు జీతం చెల్లిస్తున్నారని, అలాంటి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు పాయం వెంకన్న ,యూనియన్ బ్రాంచ్ నాయకులు షేక్ షఫీ, బాలు, నాగమణి, ఉప్పలయ్య, పుల్లయ్య ,మంగయ్య, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి పైపులైన్ల లీకేజీలను అరికట్టాలి

**- తాగునీటి వృధాపై యాజమాన్యం స్పందించాలి**
**- సింగరేణి జిఎంకు సిపిఐ కౌన్సిలర్ల బృందం వినతి**



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం పట్టణ పరిధిలోని వివిధ బస్తీలు, కార్మిక వాడల్లో సింగరేణి సంస్థ త్రాగునీటి సరఫరాకు ఏర్పాటు చేసిన పైపులైన్లకు ఏర్పడిన లీకేజీలను అరికట్టాలని సిపిఐ పక్ష కౌన్సిలర్లు, నాయకుల బృందం సింగరేణి అధికారులను కోరారు.ఈ మేరకు పట్టణపరిధిలోని దుర్గకళామందిర్ సమీపంలో ఏర్పడిన పైపులైన్లు లీకేజి ప్రాంతాన్ని సోమవారం కౌన్సిలర్లు,నాయకుల బృందం సందర్శించింది. అనంతరం సింగరేణి సంస్థ సివిల్ జనరల్ మానేజర్ రాజ్ కుమార్ కు వినతిపత్రం అందించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలు, కార్మికులు, మాజీ కార్మిక కుటుంబాల దాహార్తిని తీర్చేందుకు సింగరేణి సంస్థ పైపులైన్లు ఏర్పాటుచేసి నీటి సరఫరా చేపడుతోందని, చాలా యేండ్ల క్రితం ఏర్పాటుచేసిన పైపులైన్లు కావడంతో లీకేజీలు ఏర్పడి త్రాగునీరు వృధా అవుతోందని, నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. యాజమాన్యం స్పందించి పైపులైన్లకు ఏర్పడిన లీకేజీలను అరికట్టాలని, క్రమంతప్పకుండా నీటి సరఫరా చేపట్టాలని కోరారు.ఈ సందర్భనలో కౌన్సిలర్లు బోయినవిజయ్ కుమార్,సత్యనారాయణ చారి, నాయకులు గెడ్డాడు నగేష్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, యూసుఫ్, అజీజ్, రూపేష్ పాల్గొన్నారు.



# పాత కేసుల పేరుతో ఫారెస్టు వేధింపులు

## పోడుకు పట్టాలిచ్చిన కేసులు పోలే వేధింపులు ఆపకుంటే ఉద్యమం ఉధృతం -వ్యకాస

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే3)వ్యవసాయ సీజన్ ప్రారంభమైందంటే ప్రశాంతమైన పోడులో ఫారెస్టు చర్యలతో అలజడి ప్రారంభమవుతుంది. 2017, 2019 లో పోడుసాగు చేస్తున్నారని గిరిజన, గిరిజనేతర రైతులపై పెట్టిన కేసులకు సంబంధించి బాధితులు కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. ఆదే కేసులకు సంబంధించి ఇప్పుడు ఫారెస్టుధికారులు విచారణ చేయాలని సోమవారం విచారణకు హాజరుకావాలంటూ సమాన్లు (నోటీస్) జారీ చేశారు. దీనిపై బాధితులు ఫారెస్టు కార్యాలయం వద్దకు రాగా అధికారులు జాడ కనిపించలేదు. సింగరేణి ఫారెస్టు రేంజ్ పరిధిలోని కారేపల్లి బీట్ లో తరతరాలుగా గిరిజన,గిరిజనేతర పేదలు పోడుసాగుచేసుకోని జీవిస్తున్నారు. 2017 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం హరితహారం పేరుతో పేదల నుండి పోడు భూమిని వెనకకు తీసుకోవాలని ఎత్తుగడను పేదలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎదుర్కొన్నారు. దానిపై అప్పటి ఎమ్మెల్యే చొరవతో సాగుకు ఫారెస్టు అటంకం చెప్పకుండా ఒప్పంధం కుదిరింది. తర్వాత 2019లో పోడు చుట్టు కందకాలు తీయటానికి ఫారెస్టు చేసిన ప్రయత్నాన్ని సైతం పేదలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఫారెస్టు అధికారులు 21 మందిపై కేసులు పెట్టగా వారు కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. ఈక్రమంలో వ్యవసాయ సీజన్ ప్రారంభిస్తున్న తరుణంలో మరోసారి ఫారెస్టు అధికారులు విచారణకు హాజరు కావాలని నోటీసుల రావటంతో పేదలను భయభ్రంతులకు గురవుతున్నారు. ఉన్నతాధికారుల మెప్పుకోసం నోటీసులు ఫారెస్టు అధికారులు ఉన్నతాధికారుల మెప్పుకోసం పేదలకు నోటీసులిచ్చి భయభ్రంతులకు గురిచేస్తున్నారని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. సోమమవారం ఫారెస్టు నోటీసులు అందుకున్న పేదలతో కలిసి ఫారెస్టు కార్యాలయం వచ్చిన వారికి అధికారులు కార్యాలయంలో కనిపించలేదు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కారేపల్లి భీట్ పరిధిలో గిరిజన,గిరిజనేతరులు సాగు చేస్తున్నారని వీరి హక్కుపత్రాలు ఇవ్వాలని గత ప్రభుత్వం హాయాంలో దరఖాస్తులు చేసుకోగా ఎఫ్ఆర్సీ కమిటీ సర్వే సైతం చేశారన్నారు. ఈక్రమంలో గిరిజనులకు మాత్రమే పట్టాలివ్వగా గిరిజనేతరుల పట్టాలు పెండిరగ్‌లో ఉన్నాయన్నారు. పాత కేసుల పేరుతో హక్కు పత్రాలున్నా గిరిజనులు, పత్రాలు లేని గిరిజనేతరులకు నోటీలిచ్చారని ఆయన తెలిపారు. ఇది పేదలకు భయాందోళనకు గురిచేయటంతో మరిన్ని కేసులు నమోదు చేయటానికి ఫారెస్టు అధికారుల ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఫారెస్టు చర్యలు ఆపక పోవపోతే పెద్దఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాసిన్ని నాగేశ్వరరావు, పాలిక సారయ్య,రామగిరి కృష్ణ,చెవుల కృష్ణ,పులసం రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# ప్రాణం తీసిన మద్యం మత్తు

## ఇద్దరు యువకులు చేసిన దాడిలో వ్యక్తి మృతి మృతుడు ఆంధ్రా వాసి నాగేంద్రబాబు







బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): పూటుగా మద్యం సేవించారు. మత్తు తలకెక్కడంతో విచక్షణ కోల్పోయ్యారు. ఎదుటి వ్యక్తి పై ఇద్దరు యువకులు పాశవికంగా చేసిన దాడిలో నిండు ప్రాణాలు గాలిలో కలిసి పోయిన ఘటన ఖమ్మం జిల్లా బోనకల్ లో చోటు చేసుకుంది. పోలీసులు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా సత్సవాయి మండలం వేములనర్వ గ్రామానికి చెందిన ఉయ్యాల నాగేంద్రబాబు (26) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత ఏడాది గుంటూరు జిల్లా అచ్చంపేట మండలం చల్లగరిక గ్రామానికి చెందిన నాగసత్యతో వివాహమైంది. అత్తమామల ఇంటి వద్దనే ఉంటూ ఎన్నికల నేపథ్యంలో ఓటు వేసేందుకు నెల క్రితం నెములనర్వ గ్రామానికి వచ్చాడు. ఆదివారం బోనకల్ కు వచ్చిన క్రమంలో మద్యం సేవించడానికి గానూ వైన్ షాపు కు వెళ్లాడు. బీర్లు తీసుకొని సేవించి ఒక సీసా పగలు కొట్టాడు. దగ్గరలోనే మద్యం సేవిస్తున్న బోనకల్ కు చెందిన మోర్ల పరుశురామ్. బొబ్బిళ్ల ఉపేందర్ల పై పగిలిన సీసా ముక్కలు పడటంతో వాటి గురుంచి అడిగగా, ఈ క్రమంలో ముగ్గురు మద్యం మత్తులో ఉండటంతో వారి మధ్య మర్షణ తలెత్తింది. నాగేంద్రబాబు పై విచక్షణ రహితంగా పరుశురాం, ఉపేందర్లు దాడి చేశారు. దీంతో తీవ్ర గాయాల పాలైన నాగేంద్రబాబు తన స్వగ్రామానికి వెళ్లే క్రమంలో గ్రామ శివారు ప్రాంతంలో పడిపోయాడు. కుటుంబ సభ్యులకు కొందరు సమాచారం ఇవ్వడంతో వారు ఆటో ద్వారా తమ గ్రామానికి తీసుకెళ్లారు. మద్యం మత్తులో ఉండటంతో జరిగిన విషయం గురించి కుటుంబ సభ్యులకు చెప్పలేక పోయాడు. అర్ధరాత్రి గురక రావడంతో వైద్యం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య ఉంది. జరిగిన ఘటనపై పై మృతుడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బోనకల్లో సంఘటనా స్థలాన్ని వైరా ఏసీపీ అబ్దుల్ రెహమాన్, సీఐ మధు ఎస్ఐ మధుబాబులు సందర్శించి విచారణ నిర్వహించారు. దాడి జరిగిన తీరు హత్యకు సంబందించిన కారణాలను పలు కోణాల్లో విచారించారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## 2024 పాలీసెట్ ఫలితాలలో త్రివేణి విద్యార్ధులకు స్టేట్ ర్యాంకులు

**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్..**




ఈరోజు విడుదలైన తెలంగాణ పాలీసెట్ ఫలితాల్లో ఖమ్మం నగరానికి చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ విజయకేతనం ఎగురవేశారు. వీరిలో మోక్షత సాయి 118 మార్కులతో రాష్ట్రస్థాయి10వ ర్యాంక్,వి యస్ యస్ లక్ష్మి 113 మార్కులతో 70వ ర్యాంక్, నేహా శ్రీ 105 మార్కులతో 497 ర్యాంక్ సాయి సాత్విక 98 మార్కులతో 585 ర్యాంకు ఎం వెంకటేశ్వర్లు 101 మార్కులతో 594 ర్యాంకు అభిరాం 101 మార్కులతో 721 వ ర్యాంకు సాధించారు. ఈ ఫలితాలలో 100 పైన మార్కులు సాధించిన విద్యార్థుల ఆరుగురు 90 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 9 మంది 5000 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 15 మంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ఏ పరీక్షలలోనైనా ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యున్నత ర్యాంకులను సాధించగలరని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు.

## మంత్రి తుమ్మల పరామర్శ



కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేటివ్, చేనేత మరియు టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం కూసుమంచి మండల మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్ రెడ్డి మాతృ మూర్తి రామసహాయం పద్మమ్మ ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. అందులో బాగంగా కూసుమంచి మండల పరిది పోచారం గ్రామంలో వారి స్వగృహం నందు ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు . ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ రవికుమార్, కూసుమంచి ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ముదిరెడ్డి కేశవరెడ్డి, యం డి అహ్మద్ అలీ, గుండా దామోదర్ రెడ్డి, వడిత్య సెట్రా%శీ% నాయక్, రమా శ్రీను, రేలా వెంకట రెడ్డి, నెల్లూరి శేషగిరి, బాలాజీ, శ్యామ్ సుందర్ రెడ్డి, కొండా మహిపాల్, అర్వపల్లి జనార్దన్ గౌడ్, వీక్రమ్ రెడ్డి, రఘు నాయక్, రామ్ గోపాల్, మిథున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ద

## అశోక్ లేలాండ్ వాహనం వేలం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రొఫెషనల్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నేలకొండపల్లి లో పట్టుబడిన వాహనం అశోక్ లేలాండ్ ఏపీ 39 టి హెచ్ 2556 అనే వాహనం.ది. 05.06.2024న ఉదయం 10 గంటలకు వేలం వేయడం జరుగుతుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జగన్నాథరావు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన వాహనం యొక్క ధర మూడు లక్షల(3,00,000)రూపాయలు. ఆసక్తి కలిగిన వారు వేలంలో పాల్గొనవచ్చు నని వెల్లడించారు. వేలంలో పాల్గొనే వారు 50% డిపాజిట్ చేసి పాల్గొనాలని తెలిపారు.

## లోకసభ ఓట్ల లెక్కింపు నేపథ్యంలో 144 సెక్షన్ అమలు : పోలీస్ కమిషనర్



**ఖమ్మం, సూర్య బ్యూరో** లోక్‌సభ సాదారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలలో భాగంగా జూన్ 4 న (మంగళవారం) ఉదయం 6:00 గంటల నుండి జూన్ 5 ( బుధవారం ) ఉదయం 6:00 గంటల వరకు అంక్షాలు విధించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో గుంపులుగా గుమికూడి ఉండరాదని,ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, నిర్వహించరాదని పెర్కొన్నారు.

ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు.

1. ఓట్ల లెక్కింపు కేంద్రానికి 200 మీటర్ల లోపు ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం నిషేధం.
2. లెక్కింపు కేంద్రానికి కిలోమీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు,మారణాయుధాలతో సంచరించడం నిషేధం.
3. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు.
4. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధం.
5 . వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం,చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం నిషేధం.

# పదేళ్లలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేని బీఆర్ఎస్ ప్రభుత్వం

**పేదల ను విస్మరించిన బీఆర్ఎస్ కు మాట్లాడే నైతిక హక్కు లేదు**
**బీఆర్ఎస్ కు ఎంపీ స్థానాలు ఒక్కటి కూడ వచ్చే పరిస్థితి లేదు**
**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
పదేళ్లు రాష్ట్రం ను పాలించిన బీఆర్ఎస్ పేదలకు ఒక్క ఇల్లు కూడ ఇవ్వలే దని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు,మంగాపురం, కట్టుకాసారాం,కొంగర, రాయగూడెం, చెరువుమాధారం, బైరవునిపల్లి, పైనంపల్లి, చెన్నారం గ్రామాలలో మంత్రి సోమవారం పర్యటించారు. ఆయా గ్రామాలలో ఘనస్వాగతం పలికారు. వివిధ సమస్యల పై పెద్ద ఎత్తున ధరఖాస్తులు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ.... బీఆర్ఎస్ కల్లబొల్లి మాటలు మాట్లాడుతుందని అన్నారు. పేదలను విస్మరించిన ఆ పార్టీకి మాట్లాడే అర్హత లేదన్నారు. మంగళవారం ఫలితాలలో టిఆర్ఎస్కు ఒక్క ఎంపీ స్థానం కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు. పేదవారి ప్రభుత్వం వచ్చిన తర్వాత రోహిణి కార్తిలోనే వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. మీరిచ్చిన ఈ అవకాశం తోనే నేను ఈ స్థాయిలో ఉన్నానని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి భారీ మెజార్టీ రాబోతుందని అన్నారు. ఎన్నికల సమయంలో మీరు అడిగిన న్యాయమైన కోరికలు నెరవేరస్తానని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని అన్నారు. ఏడాదిలోపే సిసి రోడ్లు పూర్తి చేస్తామని అన్నారు. రూ. 22.5 కోట్లతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య,నాయకులు శాఖమూరి రమేష్, వెన్నుపూసల సీతారాములు,బచ్చులకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని,నల్లాని మల్లికార్జునరావు, చెరువు స్వర్ణ, కోడలి గోవిందరావు, బొడ్డు బొందయ్య,కుక్కల హనుమంతరావు, జెర్రిపోతుల సత్యనారాయణ,మైసా శంకర్, కడియాల నరేష్,కొమ్మినేని విజయబాబు, మానుకొండ వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**





ఖమ్మం, (సూర్య బ్యూరో): ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కౌంటింగ్ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం లోకసభ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్ల ఇవిఎంల కౌంటింగ్ కు 7 కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు ఒక హాల్, మొత్తం 8 కౌంటింగ్ హాళ్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఏ హాల్ కి ఆ హాల్ లో ఆయా సెగ్మెంట్ కౌంటింగ్ చేపట్టి, ప్రతి రౌండ్ ఫలితాలు ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ లలో ప్రకటిస్తామన్నారు. తుది ఫలితాలు అన్ని అసెంబ్లీ, పోస్టల్ బ్యాలెట్ ల కౌంటింగ్ పూర్తయ్యాక ప్రకటిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఇవిఎం కౌంటింగ్ ఒకేసారి ఉదయం 8 గంటలకు ప్రారంభించనున్నట్లు ఆయన అన్నారు. ఫలితాలు ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రదర్శించనున్నట్లు అలాగే, ఖమ్మం కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, రైల్వే స్టేషన్, సత్తుపల్లి, మధిర, వైరా బస్టాండ్లలో ఎల్ఇడి తెరలు ఏర్పాటుచేసి, ప్రజలకు ఫలితాల సమాచారం అందించుటకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఏజెంట్లు ఉదయం 6 గంటలకే రావాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు స్ట్రాంగ్ రూంలు తెరవడానికి ఉదయం 5 గంటలకల్లా రావాలని ఆయన తెలిపారు. పాసులు వెంట తేవాలని, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని ఆయన అన్నారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ హాల్ కు ఇవిఎం ల కదలికలపై సిసికెమెరాలు ఏర్పాటుచేసి, టివి కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు, ఇవిఎం ల కదలికలపై నిఘా పెట్టవచ్చని ఆయన అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యాక డిక్లరేషన్, సర్టిఫికెట్ అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ర్యాండం గా 5 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వివిప్యాట్ ల లెక్కింపు చేస్తామన్నారు. ఇవిఎం యంత్రాలను కలెక్టరేట్ లోని ఇవిఎం గోడౌన్ కు తరలించి, భద్రపర్చనున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ కు కౌంటింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండ మైజేషన్ ప్రక్రియ పూర్తి

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**





ఖమ్మం, (సూర్య బ్యూరో): జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్ర కంట్రోల్ రూమ్ లో ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్ ల సమక్షంలో ఆన్లైన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, 7 అసెంబ్లీ సెగ్మెంట్ ల ఈవిఎం ఓట్ల లెక్కింపు కోసం ర్యాండమైజేషన్ ద్వారా అసెంబ్లీ సెగ్మెంట్ ల వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో సిబ్బందిని బృందాల వారీగా, ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో ఏఆర్ఓ లు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం. రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

**సన్మానం అందుకున్న సింగరేణి గ్రామ ఉద్యమకారులు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి మే3 )ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కేసులు, లాఠీల దెబ్బలు, హెచ్చరికలు నెర్వక పాల్గొన్న కారేపల్లి మండల ఉద్యమకారులు ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సన్మానం అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతోరణోత్సవాలలో భాగంగా ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూధన్ కారేపల్లి మండల ఉద్యమకారుల్కైన జడల వెంకటేశ్వర్లు, సోమందుల నాగరాజు, తోటమల్ల సాయికుమార్, బాదావత్ శంకర్నాయక్, గుగులోత్ వీరునాయక్, పెద్దబోయిన సురేష్ లను సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఉద్యమకారులను సత్తుపల్లి, వైరా మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,బానోత్ చంద్రావతి, నాయకులు కొండబాల కోటేశ్వరరావు, ఆర్జేసీ కృష్ణ,కురాకుల నాగభూషణయ్య లు అభినందించారు.



## రైల్వే బోగీల ఉద్యమానికి మాజీ ఎమ్మెల్యే సంఘీ భావం..

**ప్రజాచ్చైతన్యంతోనే సాధారణ బోగీల సాధన.**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి మే3 )రైళ్లలో సాధారణ బోగీల సంఖ్యకు 5 కు పెంచాలనే డిమాండ్తో బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో చేస్తున్న దేశా వ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమం సోమవారం కారేపల్లి మండలం టేకులగూడెంలో జరిగింది. ఈ ఉద్యమానికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,జబర్ధస్త్ ప్రేమ్ రాజమౌళి,డప్పు శ్రీను మద్దతు ప్రకటించి స్వయంగా పీఎం మోడీ అడ్రస్కు ఉత్తరం రాశారు. పెద్దబోయిన ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ రైళ్లలో జనరల్ బోగీలు ఒకటి, రెండు బోగీలు మాత్రమే ఉండటంతో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రవాణా వ్యవస్థగా ఉన్నటువంటి భారతీయ రైల్వే సాధారణ పౌరునికి అందిస్తున్న సేవలు అంతంతమాత్రంగానే ఉన్నాయన్నారు. ఐదు సాధారణ భోగీల సాధన కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాల ఉద్యమాన్ని గాంధీ మార్గంలో నిర్వహించటం అభినందనీయమన్నారు. డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ సాధారణ బోగీల అవశ్యకతపై వందమందికి వాట్సప్ గ్రూపులలో షేర్ చేయాలని, ప్రధానమంత్రికి ట్విట్టర్ ఖాతాలో ట్వీట్ చేయాలని కోరారు. వివరాలకు 9989310141 సెల్ను సంప్రదించాలని తెలిపారు.

## ఎరువులు ,విత్తనాల దుకాణాలు తనిఖీలు

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....మండలంలోని కూసుమంచి , నరసింహుల గూడెం గ్రామాలలోని ఎరువులు ,విత్తన దుకాణాలను కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ప్రతి డీలరు పిఓవైస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలను చేయాలని, లైసెన్సు,స్టాక్ బోర్డు, ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజు విత్తన అమ్మకాలను రైతు వారీగా రిజిస్టర్ లో పొందుపరచాలని సూచించారు. ఏ డీలర్ అయినా ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి పాల్గొన్నారు.



# బౌద్ధక్షేత్రం అభివృద్ధి ని చేయండి

## -మంత్రి పొంగులేటి ని కోరిన బౌద్ధభిక్షువు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రం లోని బౌద్ధక్షేత్రం ను అభివృద్ధి చేయాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని బౌద్ధబిక్షువు సద్దా రక్కితా కోరారు. మండల పర్యటన లో భాగంగా కొత్తకొత్తూరు లో మంత్రి ని కలిసి వివిధ సమస్యల పై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బౌద్ధభిక్షువు మాట్లాడుతూ...బౌద్ధక్షేత్రం వద్ద కనీస సౌకర్యాలు కూడ లేవని ఆవేదన వ్యక్తం చేశారు.త్రాగునీరు, మరుగుదొడ్లు,విశ్రాంతి గదులు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.అదే విధంగా బౌద్ధ విహార ధ్యాన మందిరం కోసం ప్రభుత్వం స్థలం ను కేటాయించాలని కోరారు.మంత్రి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ వే ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు దుద్దెల రవికుమార్,మార్కెట్ కమిటీ మాజీ చెరున్ శాఖమూరి రమేష్,కడియాల నరేష్ తదితరులు ఉన్నారు.

# స్నేహితుని కోల్పోవడం బాధాకరం..

## -రాము దశ దిన కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు



తల్లాడ,సూర్య (మేజర్ న్యూస్)..

తమ చిన్ననాటి మిత్రుడు మాజీ ఎంపిపి కాంపల్లి. రాము ప్రమద శాత్తు మృతి చెందడం బాధాకరమని 1992 బ్యాచి కి చెందిన పూర్వ విద్యార్థులు బాధపడ్డారు.మండలపరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన రాము ఇటీవల తన ఇంట్లో ప్రమాదశాత్తు వరవులో పది మృతి చెందిన సంఘటన విధాతమే.ఆయన దశదిన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈకార్యక్రమానికి రాము స్నేహితులు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని కోరారు.నిరుపేద కుటుంభం కావటంతో ఆలోచన చేసిన స్నేహితులు సహృదయంతో 20వేల నగదును రాము పిల్లలకు అందించారు. నివాళులు అర్పించిన వారిలో పగడాల.నగేష్,రాణి, కిషోర్,త్రివేణి, రమణ,కృష్ణ,శ్రీను,భాస్కర్, నరసింహారావు, చారి,సుందర్ రావు, తదిత రులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన కూసుమంచి ఎంపీపీ కాంగ్రెస్ నాయకులు



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

మండల పరిదిలో గల మల్లయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని హట్యా తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బదావత్ భీల్లి మనవరాలు గాయత్రి అలేఖ్య ఓణీలు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు .కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ సి డి సి మాజీ చైర్మన్ జూకూరి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు వినోద కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోత్ బాసు నాయక్ బాదావత్ వెంకన్న బదావత్ రవి బదావత్ రమేష్ సైదులు స్థానిక నాయకుల కార్యకర్తలు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది.

# నాకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు

## -మండల పరిషత్ పాలకవర్గ సమావేశంలో ఎంపీపీ శ్రీనివాస్



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

గత ఐదేళ్ల తన పదవీ కాలంలో తనకు సహకరించిన సహచర ఎంపీటీసీలు, సర్పంచ్ లు, అధికారులకు కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన వారికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. తమ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన ఏడాదికే కరోనా ప్రభావంతో వివిధ వర్గాల ప్రజలు భయాందోళనకు గురయ్యారని, అనేక మందికి ఉపాధిలేక మనుగడ సాగించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు .అలాంటి అపారక స్థితిలో తాను, సహచర ఎంపీటీసీ లతో కలిసి, వ్యక్తిగతంగా వారికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి, మండల వ్యాప్తంగా పేదలను ఆదుకొని, వారికి అండగా నిలిచామని తెలిపారు. అంతేకాకుండా పాలన పరంగా కూడా తనకు ఐదేళ్ల కాలం సంతృప్తిని ఇచ్చిందని ఆయన తన ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. పరిస్థితులకు అనుకూలిస్తే మళ్లీ ఇదే పదవిలో కొనసాగుతానని ఆయన ఆకాంక్షించారు. తొలుత వివిధ శాఖల అధికారులు తమ శాఖల పురోగతిని చదివి వినిపించారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల్లో పనులకు బిల్లులు మంజూరు చేయాలని, పలువురు ఎంపీటీలు కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వేణు గోపాల్ రెడ్డి, ఎంపీవో రామచంద్రావు, ఏంఈవో బీవీ రామాచారి, ఏఈవో వాణి, ఎంపీ ఓ అప్పారావు , ఎంపీటీసీలు జర్పుల బాలాజీ, మాదాసు ఉపేందర్ ,బజ్జూరి రామి రెడ్డి, బానోత్ సుజాత, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పోడు రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం వేదింపులకు పాల్పడితే సహించేది లేదు

## -నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్న అటవీ శాఖ అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలి

## -పోడు రైతులకు అండగా నిలబడతాం సిపిఎం నేత భూక్యా వీరభద్రం



వైరా.సూర్యమేజర్ న్యూస్ః-

గత అనేక దశాబ్దాలుగా పోడు భూములు సాగు చేసి జీవిస్తున్న పేద గిరిజన రైతులను గత పది సంవత్సరాల కాలం గత రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని వాటిని అధిగమించి తమ భూములు సాగు చేస్తున్న రైతులపై కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నేడు గత ప్రభుత్వం తరహాలోనే పోడు రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి పోడు రైతుల ఉద్యమా నేత భూక్యా వీరభద్రం విమర్శించారు. కారేపల్లి మండల వ్యాప్తంగా పోడు రైతులకు అటవీ శాఖ అధికారులు నోటీసులు ఇచ్చి భూములు ఖాళీ చేయాలని హుక్కం జారు చేయటానికి సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. 2016-17 సంవత్సరంలో కారేపల్లి మండల కేంద్రంలో పోరాడి సాధించుకున్న పోడు భూములను ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చి ఫారెస్ట్ ఆఫీస్ చుట్టూ పేద రైతును తిప్పు కోవటం సరైంది కాదని ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు. పోడు రైతులకు ఇచ్చిన నోటీసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు తమ పద్ధతిని మార్చుకోకపోతే రైతుల పక్షాన సిపిఎం నాయకత్వన రైతులందరి ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని, ప్రభుత్వ, అటవీ శాఖ వైఖరిని తిప్పికొడతామని ఆయన తెలిపారు. పోడు రైతులు రాష్ట్ర ప్రభుత్వం,అటవీశాఖ అధికారుల వైఖరికి భయపడాల్సిన అవసరం లేదని, రైతులకు సిపిఎం అండగా ఉంటుందని, భూక్యా వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు.

# విశిష్ట పురస్కారం అందుకున్న కవి చిలకబత్తిని

## -అవార్డులు,సన్మానాలు పొందటం చాలా సంతోషంగా ఉంది, -కవి సన్మాన గ్రహీత వీరబాబు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిధి లోని అనాసాగారం గ్రామానికి చెందిన చిలకబత్తిని వీర బాబు శ్రీ ఎన్టీఆర్ విశిష్ట పురస్కారం ను అందు కున్నారు.ఆర్.కె. కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా కార్యక్రమంలో తన ప్రతిభ ను చూపారు. ఆయన ఆలపించిన పలు గేయాలు,కవిత్వం తో గుర్తింపు పొందారు.ఈ మేరకు సోమవారం హైద్రాబాద్ లో పురస్కారం తో పాటు ఘన సన్మానం పొందారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహిత వీరబాబు మాట్లాడుతూ... మారుమూల గ్రామం కు చెందిన తనకు అనేక అవార్డులు,సన్మానాలు పొందటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన ను ఘనంగా సన్మానించారు.

# ఘనంగా మోక్షిత జన్మదిన వేడుకలు

## -ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా, రాగమయి దయానంద్ దంపతులు

## -జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన,జాతీయ బీ సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయనవరపు శ్రీనివాస్



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 2 :

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ల ప్రధాన అనుచరులు, పరిమి భరత్ కృష్ణ వేణి దంపతుల కుమార్తె చిరంజీవి మోక్షిత జన్మదిన వేడుకలకు సత్తుపల్లి లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ మట్టా రాగ మయి దయానంద్ విజయకుమార్ ల చేతులు మీదుగా ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు మోక్షిత జీవితములో ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, వారు పాపను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు.. అందులో భాగంగా,జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు కూడా ముఖ్య అతిథిగా పాల్గొని పాపని ఆశీర్వాదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్, జిల్లా జాతీయ బీ సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక



**సూర్య మేజర్ న్యూస్**

సోమవారం ఖమ్మం పట్టణంలోని చెరువు బజార్ దగ్గర ఉన్న గ్లోబల్ హెల్లింగ్ సెంటర్ హాల్లో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సినిమా ఖమ్మం జిల్లా నిర్మాణ కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దొడ్డి కొమరయ్య సినిమా దర్శకులు ఎం సేనాపతి హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న సబ్బండ వర్గాల కులాలను ఐక్యం చేస్తూ వారిని సహనిర్మాతులని చేస్తూ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. అనంతరం చిత్ర నిర్మాణ జిల్లా కమిటీని ప్రకటించారు . జిల్లా గౌరవ సలహాదారులుగా డాక్టర్ ఖిజరుల్లా డాక్టర్ , జిల్లా చైర్మన్గా భానోత్ భద్రునాయక్, జిల్లా వైస్ చైర్మన్ గా పెళ్లూరి విజయ్ కుమార్, జిల్లా కన్వీనర్ గా షేక్ అబ్దుల్ రెహమాన్, జిల్లా కో- కన్వీనర్ గా మామిడాల ఝాన్సీ, జిల్లా కార్యవర్గ సభ్యులుగా భూక్య ఉపేంద్ర బాయ్, ఎస్.కె జమీల్, మీగడ రామారావు, రెడ్డి బోయిన వరలక్ష్మి, మేకల రమాదేవి, గన్నోజు గోవిందమ్మ, కొప్పుల నాగమణి, దామల్ల జయ, గద్దె వెంకట్రామయ్య, కామన అనంతలక్ష్మి, మంద కల్పన, ఎస్.కె నాజీ మా , కలకోటి స్పందన , మాలోతు జ్యోతి , ఎస్ కే యాషన్ , బానోతు త్రివేణి , చౌడం పద్మ , బానోత్ జ్యోతి , భుఖ్య లలితాల , ఠాగూర్ కోటేశ్వరరావు లను కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .

## ప్రభుత్వ విద్య వైద్య రంగాలను పరిరక్షించాలి



**ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ విద్య వైద్య రంగాల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొని ప్రైవేటు సంస్థలపై నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో జరిగిన సదస్సు అభిప్రాయపడింది . ఈ సదస్సులో ముఖ్యవక్తంగా ఏపీటీఎఫ్ ఖమ్మం జిల్లా వ్యవస్థాపకులు బి లక్ష్మయ్య మాట్లాడుతూ పుట్టగొడుగుల వస్తున్న విద్యా వైద్య సంస్థలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ప్రభుత్వ రంగాలు రాను రాను వాటి సేవలు ప్రజలకు ఆశించినంతగా రావడం లేదని ఆవేదనతో తెలిపారు . విపరీతంగా వస్తున్న విద్య వైద్య సంస్థల వలన సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ ఉన్నారని వారికి సేవలు అందించడం కోసమే సామాజిక అధ్యయన వేదిక పనిచేస్తుందని తెలిపారు . అధ్యయన వేదిక నాయకులు ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి చెల్లి బాబూరావు మాట్లాడుతూ మూసివేసిన విద్యాసంస్థలను తిరిగి తెరిపించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని అదేవిధంగా సామాన్య ప్రజలకు ప్రభుత్వ వైద్యం సేవలు విరివిగా అందించేందుకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు . సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ తాళ్లూరి వేణు మాట్లాడుతూ వేదిక ఆధ్వర్యంలో ప్రస్తుత సామాజిక పరిస్థితులలోని సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలందరికీ ఉచితంగా అందే విధంగా కృషి చేస్తుందని తెలిపారు . ఏపీటీఎఫ్ వ్యవస్థాపకులలో సీనియర్ నాయకులు శ్రీమతి చూడామణి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న ట్రోలింగును అరికట్టాలని అందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు . మహిళా సాధికారత కొరకు వేదిక ఆధ్వర్యంలో పనిచేస్తామని తెలిపారు . అనంతరం విద్యారంగంలో పనిచేసిన నాయకులు శ్రీ బి లక్ష్మయ్య , చెల్లి బాబురావు , చూడామణి , ఈ జి ఆర్ వెస్లీ , గోల్కొండ అంజయ్య తదితరులను రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో వారిని సన్మానించారు . ఈ సమావేశంలో అధ్యయన వేదిక నాయకులు ఎస్ పూర్ణచంద్రరావు , రామ్మోహన్ రావు , వెంకట్ నారాయణ , శంకర్రావు , భాస్కర్ రెడ్డి , శర్మ , చిట్టి , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దొరపెత్తందారి విధానానికి వ్యతిరేకంగా పోరాడిన నారాయణకు విప్లవ జోహార్లు



-సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ సీనియర్ నాయకులు నారాయణ సంతాప కార్యక్రమంలో మాట్లాడుతున్న అరుణోదయ నాగన్న

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

దున్నేవాడికే భూమి కావాలని పోరాడే వాడిదే ఎర్రజెండా నినాదంతో నాటి ఎమర్జెన్సీ కాలం లో దొరల పెత్తందారి విధానానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ బీరోలు గ్రామ సీనియర్ నాయకులు మద్దిబోయిన సత్యనారాయణ (పూసలి నారాయణ) గారు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి సంతాప కార్యక్రమం ఈరోజు బీరోలు గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ సీనియర్ నాయకులు పేరం దశరథ అధ్యక్షతన పార్టీరాష్ట్ర నాయకులు అరుణోదయ నాగన్న పాల్గొని మాట్లాడుతూ దోపిడీ పీడన అణచివేత ధోరణికి వ్యతిరేకంగా పెత్తందారులకు వ్యతిరేకంగా పనిచేసిన సత్యనారాయణ ఈ ప్రాంతంలో సారా ఉద్యమానికి వ్యతిరేకంగా పనిచేశాడని,గ్రామంలో దొర జైసింహారెడ్డికి వ్యతిరేకంగా పనిచేసిన దానిలో ప్రధాన పాత్ర పోషించినటువంటి నారాయణ ఆ ఉద్యమంలో అనేక వందలమంది పేదలు తన నివాస ఉండటానికి గుడిసెలు ఏర్పాటు చేసుకునే దాంట్లో ప్రధాన పాత్ర పోషించినాడు అని వారు అన్నారు.ఈ ప్రాంతం మొత్తం దొరలు, పెత్తందారులకి వారి ఆగడాలకు వ్యతిరేకంగా పనిచేసినటువంటి ఏకైక పార్టీ ఎర్రజెండా పార్టీ అని అది న్యూడెమోక్రసీ పార్టీ అని వారు అన్నారు. అటువంటి పార్టీలో కామ్రేడ్ నారాయణ చివరి వరకు కొనసాగటం చాలా క్రియాశీలకంగా పనిచేయటం కనీసం గూడు నీడ ఉండటానికి స్థావరం లేకపోయినా కూడా నమ్మిన సిద్ధాంతం కొరకు కరవరకు పార్టీ జెండాను మోస్తూ చివరి వరకు పని చేశాడని అనేక మందికి నివాసం కోసం గుడిసెలు ఏర్పాటు చేసి తను ఉండటానికి మాత్రం నాలుగు రేకులు కూడా లేకపోవడం అదర్శం అని ఆదర్శంగా నిలబడేటువంటి వ్యక్తి కామ్రేడ్ నారాయణ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పార్టీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు లక్ష్మక్క అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోల్పొంగు నాగయ్య, జిల్లా నాయకులు శీలం సుదర్శన్ గొర్రెపాటి వీరస్వామి శ్రీనివాసరెడ్డి బ్రహ్మాచారి పట్టాభి నగేష్ బిక్షం పేరా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి,కొడుకు మృతి

- గంజా మత్తులో లారీడ్రైవర్,
- అతివేగమే ప్రమాదానికి కారణం
- తల్లి ఆసుపత్రి చేర్చి తిరిగి ఇంటికి వస్తుండగా ఘటన
- గ్రామంలో విషాధ చాయలు







**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిదిలోని కిష్టారం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగి తండ్రి ,కొడుకులు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కిష్టారం గ్రామానికి చెందిన తండ్రి ప్రమాదంలో తండ్రి కొడుకు అక్కడికక్కడే మృతి చెందారు.కిష్టారం గ్రామానికి చెందిన పిల్లి పేరయ్య ,పిల్లి అశోక్ తండ్రి కొడుకులు ద్విచక్ర వాహనం పై సత్తుపల్లిలోని ఓ హాస్పిటల్ కు వెళ్ళి అనారోగ్యం తో బాధపడుతున్న పెరయ్య తల్లిని హాస్పిటల్ లో చేర్పించి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో కిష్టారం ఓసి వద్ద అతి వేగంగా వస్తున్న కంటైనర్ లారీ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టటంతో తండ్రి కొడుకులు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.తండ్రి కొడు కుల మృత దేహాలు నుజ్జు నుజ్జు అయ్యాయని, మృత దేహలను మార్చు రుకి తరలించి కేస్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. అయితే ప్రమాదానికి కారణమైన కంటైనర్ లారీ డ్రైవర్ గంజా మత్తులో ఉన్నట్లు తెలుస్తుంది.గంజా మత్తులో అతి వేగంగా నిర్లక్ష్యం గా కంటైనర్ లారీని నడిపి తండ్రి, కొడుకు ప్రాణాలు బలితీసుకున్నాడని మృతుల బందువులు ఆరోపిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందటంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.తండ్రి కొడుకు మృతితో కిష్టారం గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

**సింగరేణి తీరుతో ప్రమాదాలు**

కిష్టారం ఓసి వద్ద ఇప్పటి వరకు సుమారు 10 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని కిష్టారం గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.అక్కడ ఓసి నిర్వహణ జరుగుతున్నట్లు ఎటువంటి సూచిక బోర్డులు లేవని,లైటింగ్ కూడా సరిగా ఉండదని, బొగ్గు లోడింగ్ కి వచ్చే వాహనాలు సైతం రోడ్డుపై పార్కింగ్ చేస్తుంటారని అయినా అధికారులు పట్టించుకోరని సింగరేణి తీరుపై గ్రామస్థులు మండిపడుతున్నారు. ప్రమాద సూచికలు లేకుండా సరైన రక్షణ చర్యలు చేపట్టకుండా సింగరేణి అధికారులు ప్రభుత్వ రహదారిని వాడుతున్నారని,రోజు వందల లారీలు ,వేలలో ద్విచక్ర వాహనాలు తిరిగే ప్రదేశంలో సింగరేణి తమ కార్యకలాపాలు సాగిస్తూ,కోట్లు కూడబెట్టుకుంటుందని ,లాబాలు కోట్లలో వస్తుండటంతో ప్రజల ప్రాణాలు లెక్కలేకుండా ఉన్నాయని,ఇప్పటి వరకు కిష్టారం ఓ.సి పరిసరాలలో 6 కిష్టారం వాసులు మృతి చెందగా 4గురు ఇతర గ్రామాల వారు మృత్యువాతపడ్డారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ ప్రదేశంలో ఓ సెక్యూరిటీ గార్డ్ ను నియమించి,ప్రమాద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## ఖమ్మం తెలంగాణ భవన్ లో ఘనంగా దశాబ్ది ముగింపు వేడుకలు.....

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం నగరం లోని తెలంగాణ భవన్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలు సోమవారం ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు అధ్యక్షులు తాత మధుసూదన్ బీఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న సండ్ర వెంకట వీరయ్య ఈ



సందర్భంగా సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ తెలంగాణ నుసాధించి., స్వరాష్ట్రంలో తొట్టతొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజల సహకారంతో దశాబ్దకాలం పాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానిదేనని అన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే మంజూరు చేయాలి

**-నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలి**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్**



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- అర్హులైన పేదలందరికీ రూ 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తక్షణమే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.గత ప్రభుత్వ కాలంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు స్లాబ్ లెవెల్ కి వచ్చి ఆగిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని, ఇప్పటికే పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను లబ్ధిదారులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ స్థలాలు గుర్తించి పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని గత ప్రభుత్వం చేయని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వీధి రోడ్లు, మంచినీటి సౌకర్యం, కరెంట్ సౌకర్యం,వంటి వివిధ ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వలస ఆదివాసి గ్రామాల ఆదివాసిలకు రేషన్ కార్డులు కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ఉన్నాయని వాటిని తక్షణమే ప్రభుత్వం అభివృద్ధి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం జ్యోతి, పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, గౌరీ నాగేశ్వరరావు, పోడియం వెంకటేశ్వర్లు, మాలోతు రావూజ, సోయం వీరాస్వామి, వూకంటి రవికుమార్, నిమ్మల మధు, గోపగాని లక్ష్మీనరసయ్య, బుగ్గా వెంకటనర్సమ్మ, డిష్ రాంబాబు, కీసరి వెంకట్రావు, దేవేందర్,బైరు ప్రసాద్, తిరుపతమ్మ, శ్రీను, పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అర్థరహితం ఆరోపణలు మానుకోవాలి

**- నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అర్థరహిత ఆరోపణలను మానుకోవాలని నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఎస్కె ఫజల్ బక్షి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొర్రా సురేష్ అన్నారు. సోమవారం మాజీ శాసనసభ్యులు చేసిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాన్ని పునస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు హైదరాబాదులో నిర్వహించిన సంబరాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొనడం జరిగింది ఈవిషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిందే. అయినా కూడా ఎమ్మెల్యే పై బురదజల్లే ప్రయత్నంలో భాగంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉన్నాడా లేడా అని ఆరోపించే ముందు నిజానిజాలను తెలుసుకొని మాట్లాడాలని సూచించారు.

## సి అండ్ ఎండీ బలరాంని సన్మానించిన ఏఐటియుసి నాయకులు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ చైర్మన్, ఎండి ఎన్.బలరామ్ కు జాతీయస్థాయి ట్రిపుల్ ఐఇ (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సెలెన్స్ అవార్డు 2024 ను ప్రకటించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకత్వం సోమవారం సి అండ్ ఎండీ బలరాంని కలసి సన్మానించారు. అనంతరం ఆయనతో సమావేశం అయి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సి అండ్ ఎండీని సన్మానించిన వారిలో ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్ కుమార్, సెంట్రల్ కార్యదర్శి వంగా వెంకట్, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. వీరస్వామి, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణ మూర్తి, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్టఫర్ తదితరులు ఉన్నారు.గుర్తింపు సంఘ పత్రాన్ని అందించి సమస్యల సాధనకు తోడ్పడాలని సీఎండీ ని రాజ్ కుమార్ కోరారు.

# శివాలయంలో అన్నదానం...



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో హరిహర క్షేత్రంగా పేరుగాంచిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి ఉప దేవాలయం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, గోత్రనామార్చనలు, ధూపసేవా ,నాగ హారతి, ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని హెచ్సిఎస్ కంపెనీ సీతారామ ప్రాజెక్ట్ అధికారులు మత్తిని కేశవరావు, సత్యనారాయణ, దంపతులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా పాల్గొనదలచిన భక్తులు ఆలయ సిబ్బంది సెల్నెం 9959108107ను సంప్రదించాలన్నారు.

## కోలాట బృందానికి గజ్జల పట్టీలు బహూకరణ

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్)- మండల పరిధిలోని నర్సాపురం పంచాయతీ గ్రామంలో శ్రీ సాయినాథ్ కోలాట బృందానికి మాజీ ఎంపీటీసీ భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి కవిత దంపతులు 42 జతల గజ్జల పట్టీలను సోమవారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో కోలాట బృందాన్ని ఏర్పాటుకు కృషిచేసిన కోలాట బృంద గురువు అంజి బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కోలాట బృందం గురువు మాట్లాడుతూ గ్రామాల్లోని కళాకారులకు ప్రోత్సాహం ఇస్తే ఉన్నత స్థాయికి వెళ్తారని , నర్సాపురం గ్రామంలో పిల్లలు, మహిళలు 42 మంది కోలాటం అభ్యసించి ప్రదర్శన చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బృందం ఏర్పాటుకు గ్రామంలోని పెద్దలు సహాయ సహకారాలు అందించారన్నారు.



## తెలంగాణకు రక్షణ కవచం బిఆర్ఎస్ పార్టీ

**-మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణకు రక్షణ కవచం బిఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు అన్నారు. కెసిఆర్ పిలుపుమేరకు దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం జాతీయ జెండా ఎగరవేసి, తెలంగాణ తల్లికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎవరు దూరం చేయలేరన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ,మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ దిండిగల్ రాజేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బాదవత్ శాంతి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, మండల , పట్టణ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

